
www.aakshitha.com
People's voice
# అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
తెలంగాణ దిక్సూచి
ఆదివారం | 14 | జూన్ | 2026 | పేజీలు: 08









## బత్తాయి సాగు
# దేశానికి ఆదర్శం

### బత్తాయి సాగుకు సర్కార్ అండ

### రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి

**నల్గొండ టౌన్, అక్షిత న్యూస్ :** రైతుల ఐక్యత, పరస్పర సహకారం, ప్రభుత్వ మద్దతుతో నల్గొండ జిల్లాను బత్తాయి సాగులో దేశానికే ఆదర్శంగా నిలిపేందుకు కృషి చేస్తామని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. శనివారం నల్గొండ జిల్లా కేంద్రంలోని ఎలిమినేటి మాధవరెడ్డి ఆడిటోరియంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి సిట్రస్ సెమినార్ కు ముఖ్యఅతిథిగా హాజరైన మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమానికై అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నదని అన్నారు. నల్గొండ పేరు వినగానే బత్తాయి గుర్తుకొస్తుందని, జిల్లాలో గతంలో 4 లక్షల ఎకరాల బత్తాయి సాగు కాగా, కాలక్రమేనా వివిధ కారణాల వల్ల అది 40 వేల ఎకరాలకు తగ్గడం బాధాకరమన్నారు. అయితే మారుతున్న పరిస్థితులకు అనుకూలంగా రైతులు కూడా మారాల్సిన ..మిగతా 2లో










---

# ప్రైవేటు పాఠశాలల్లో పుస్తకాల దందా...!

### లక్షల వ్యాపారం

### వర్క్ బుక్స్ పేరిట దోపిడి

### చెప్పినవద్దనే కొనాలని తల్లిదండ్రులపై ఒత్తిడి





**వలిగొండ/ అక్షిత న్యూస్ :** వలిగొండ మండలంలోని ప్రైవేటు పాఠశాలల్లో పుస్తకాల దందా జోరుగా సాగుతుంది. ఏటా పెరుగుతున్న ఫీజులకు పుస్తకాల భారం తోడు కావడంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఆర్థికంగా ..మిగతా 2లో

---





## నాణ్యత లోపిస్తే
# కఠిన చర్యలు

### అమృత్ 2.0 పనులను వేగంగా పూర్తి చేయాలి

### అధికారులకు, కాంట్రాక్టర్లకు ఎమ్మెల్యే బిఎల్ఆర్ ఆదేశం

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :** మిర్యాలగూడ పట్టణంలో అమృత్ 2.0 పథకం కింద పట్టణంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అండర్ గ్రౌండ్ డ్రైనేజ్, తాగునీటి ఓవర్ హెడ్ వాటర్ ట్యాంకర్ల నిర్మాణ పనులను శాసన సభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పబ్లిక్ హెల్త్ అధికారులు, మున్సిపల్ అధికారులు, ఇంజనీరింగ్ సిబ్బంది, కాంట్రాక్టర్లతో కలిసి ఆయన పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. పట్టణంలోని పలు వార్డుల్లో జరుగుతున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పైప్‌లైన్ పనులను ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా మురుగునీటి పైపులు ..మిగతా 2లో

---

## చీపురు పట్టి ఊడ్చి
# పైపుతో నీళ్లు చల్లి

### మోదీ 12 ఏళ్ల పాలన స్ఫూర్తి

### క్లాస్ రూంను అద్దంలా మార్చిన కేంద్ర మంత్రి బండి సంజయ్

### సిరిసిల్ల కుసుమ రామయ్య జడ్పీహెచ్ఎస్ లో “స్వచ్ఛ పాఠశాల” నిర్వహించిన కేంద్ర మంత్రి

### ఈసారి టెన్త్ విద్యార్థులకు మళ్లీ పరీక్ష ఫీజు చెల్లిస్తానని హామీ ఇచ్చిన కేంద్ర మంత్రి

### టెన్త్ విద్యార్థులందరికి ఉచితంగా సైకిళ్లు అందిస్తా





**రాజన్న సిరిసిల్ల, అక్షిత బ్యూరో :** రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల పట్టణంలోని కుసుమ రామయ్య జిల్లా పరిషత్ పాఠశాలను మనబడి మన బాధ్యత కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛ పాఠశాలగా మార్చిన కేంద్ర హోంశాఖ ..మిగతా 2లో

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY



## నాణ్యత లోపిస్తే కఠిన చర్యలు

**మొదటి పేజీ తరువాయి...**



వేసేటప్పుడు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. రోడ్లను తవ్విన తర్వాత తిరిగి వాటిని త్వరగా బాగు చేయాలని ఆదేశించారు. పట్టణ ప్రజల తాగునీటి అవసరాల కోసం కొత్తగా నిర్మిస్తున్న ఓవర్ హెడ్ వాటర్ ట్యాంకుల పనులను ఆయన దగ్గరుండి చూశారు. సిమెంట్, ఇనుము నాణ్యతను పరిశీలించి, నిర్మాణంలో ఎక్కడా రాజీ పడకూడదని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే ప్రభుత్వ ముఖ్య ఆశయమన్నారు. అమృత్ 2.0 పథకం ద్వారా కోట్లాది రూపాయల నిధులతో మురుగునీటి వ్యవస్థను, తాగునీటి సరఫరాను ఆధునీకరిస్తున్నామన్నారు. రాబోయే కాలంలో పట్టణ ప్రజలకు తాగునీటి ఎద్దడి రాకుండా ఉండేందుకే భారీ వాటర్ ట్యాంకులు, పైప్‌లైన్ల పనులు చేపడుతున్నామన్నారు. ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా పని చేయాలని ఎమ్మెల్యే హెచ్చరించారు.

కార్యక్రమంలో పబ్లిక్ హెల్త్ అధికారులు, మున్సిపల్ చైర్మన్ చిలుకూరు సుధా బాలకృష్ణ, వైస్ చైర్మన్ గుడిపాటి శిరీష నవీన్, మున్సిపల్ కమిషనర్ నర్రా శ్రీజరెడ్డి, ఇఇ, డిఇఇ, ఏఇ, స్థానిక కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు.

## చీపురు పట్టి ఊడ్చి పైపుతో నీళ్లు చల్లి

**మొదటి పేజీ తరువాయి...**

సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ "స్వచ్ఛ పాఠశాల" కార్యకర్తగా మారారు. ప్రధాని నరేంద్ర మోదీ 12 ఏళ్ల పాలనను పురస్కరించుకుని కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలలను "స్వచ్ఛ పాఠశాల" పేరుతో శుభ్రం చేసే పనికి శ్రీకారం చుట్టారు. తన పార్లమెంట్ పరిధిలోని ప్రతి పాఠశాలను పరిశుభ్రంగా ఉంచాలంటూ బండి సంజయ్ ఇచ్చిన పిలుపు మేరకు ఈరోజు నియోజకవర్గ వ్యాప్తంగా బీజేపీ కార్యకర్తలు, స్వచ్ఛంద సంస్థలు, స్థానిక ప్రజలంతా కలిసి తమ తమ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలను పరిశుభ్రం చేశారు. సొంతంగా చీపురు తెచ్చుకుని, క్లాత్, మగ్గు, బకెట్ తెచ్చుకుని తరగతి గదులను క్లీన్ చేశారు.

అందులో భాగంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ సైతం ఈ రోజు ఉదయం సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని కుసుమ రామయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు విచ్చేశారు. స్వయంగా చీపురు పట్టి ఊడ్చారు. పైపు నీళ్లతో తరగతి గదిని క్లీన్ చేశారు. ఆ తరువాత శుభ్రంగా తుడిచారు. విద్యార్థులు కూర్చునే టేబుల్ కింద దుమ్ము ధూళి లేకుండా క్లీన్ చేశారు. తరగతి గదిలోని మూలమూలకు వెళ్లి చీపురు పట్టి ఊడ్చారు. నీళ్లతో క్లీన్ చేశారు. తరగతి ఆవరణలోనూ నీళ్లు చల్లారు. నీళ్లు చల్లి తరగతి గదులను పరిశుభ్రం చేస్తున్న కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్. కేంద్ర మంత్రి పిలుపు మేరకు కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల్లో "స్వచ్ఛ పాఠశాల" పేరుతో తరగతి గదులను బీజేపీ కార్యకర్తలు, స్వచ్ఛంద సంస్థలు, స్థానిక ప్రజలు శుభ్రం చేశారు. నీళ్లతో క్లీన్ చేశారు. చాలా చోట్ల కార్యకర్తలు సొంతంగా చీపురు, మగ్గు, బకెట్, క్లాత్ తీసుకొచ్చి శుభ్రం చేయడం కన్పించింది. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ ఏమన్నారంటే...

నిన్ననే ఏ స్కూల్ ను ఎవరెవరు శుభ్రం చేయాలనే విషయంపై నిన్ననే "టిఫిన్ బైఠక్" నిర్వహించాం. అందులో భాగంగా ఈరోజు పాఠశాలలను శుభ్రం చేస్తున్నాం. దీంతో పాటు పాఠశాలల్లో పిల్లలను చేర్పించాలని కోరుతూ ఎల్లుండి గ్రామాలు, మండలాల వారీగా ర్యాలీలు కూడా నిర్వహించబోతున్నాం.

ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేయాలన్నది నా సంకల్పం. అందులో భాగంగానే ప్రభుత్వ స్కూళ్లలో టెన్త్ చదివే విద్యార్థులందరికి ఈసారి కూడా సైకిళ్లు అందించబోతున్నాం. టెన్త్ విద్యార్థులందరికీ నా వేతనం నుండి పరీక్ష ఫీజు చెల్లిస్తా. పాఠశాల అభ్యున్నతి కోసం మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతా. పాఠశాలలో నెలకొన్న సమస్యలపైనా త్వరలోనే సమీక్ష చేస్తా. పరిష్కారానికి చర్యలు తీసుకుంటా.

# బత్తాయి సాగు దేశానికి ఆదర్శం

**మొదటి పేజీ తరువాయి...**

అవసరం ఉందని, ఎప్పుడు వరిపైనే ఆధారపడకుండా బత్తాయి లాంటి పంటలు, ఇతర ఉద్యాన పంటలను సాగు చేయాలన్నారు. పంట మార్పిడిపై తప్పనిసరి దృష్టి సారించాలని ,ఈ విషయంలో రైతులకు ప్రభుత్వ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వివిధ పంటలు సాగుచేసే రైతులకు సహకారం అందిస్తున్నదని, ముఖ్యంగా వరి పండించిన రైతులకు మద్దతు ధర కల్పించడమే కాకుండా, 500 రూపాయల బోనస్ ఇచ్చి సన్న ధాన్యాన్ని కొనుగోలు చేస్తుదన్నారు. అయితే బత్తాయికి పేరు ప్రఖ్యాతులు గాంచిన నల్గొండ జిల్లాలో తిరిగి బత్తాయిని ఎక్కువ మొత్తంలో సాగు చేయాల్సిన అవసరం ఉందని, బత్తాయి ఆరోగ్యపరంగా కూడా మనిషికి ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఉద్యాన పంటల ప్రాముఖ్యతను దృష్టిలో ఉంచుకొని ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి అంతర్జాతీయ స్థాయి ఫ్రూట్ మార్కెట్ కు శంకుస్థాపన చేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. రైతులు పంట మార్పిడితో పాటు, ఉద్యాన పంటలను సాగు చేయాలని, నల్గొండ జిల్లాలో బత్తాయి సాగుకు పూర్వవైభవాన్ని తీసుకువచ్చేందుకు కృషి చేస్తామన్నారు.




అవసరమైతే హైదరాబాద్ లో మరోసారి సమావేశం ఏర్పాటు చేసి సిట్రస్ ను ఏ విధంగా ముందుకు తీసుకెళ్లాలో సిట్రస్ రైతుల సమస్యలు, భవిష్యత్తు అవకాశాలు, ఆధునిక సాగు పద్ధతులు, మార్కెటింగ్ ఎగుమతులు,తదితర విషయాలపై ఆలోచిస్తామన్నారు.

కార్యక్రమానికి హాజరైన పరిగి శాసనసభ్యులు రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ బత్తాయిలో అనేక కొత్త రకం వంగడాలు వచ్చాయని, రైతులకు ఇవి ప్రయోజనకరంగా ఉంటాయని, ముందు నుండి నల్గొండ బత్తాయికి ఎంతో పేరు ప్రఖ్యాతలు పొందిందని, రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రైతు భరోసా, రైతు బీమా, మహిళలకు రుణాలు తదితర సౌకర్యాలను కల్పిస్తున్నదన్నారు.

అనంతరం రైతు కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి, నల్గొండ మున్సిపల్ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర డైరీ డెవలప్మెంట్ చైర్మన్ అమిత్ రెడ్డి, తదితరులు మాట్లాడారు.

ఈ కార్యక్రమంలో కొండా లక్ష్మణ్ బాపూజీ ఉద్యాన యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ డి. రాజిరెడ్డి, రైతు కమిషన్ సభ్యులు రామ్ రెడ్డి, చెవిటి వెంకన్న, పావని రెడ్డి, ఉద్యాన శాఖ రాష్ట్రస్థాయి అధికారులు, జిల్లాల అధికారులు, అభ్యుదయ రైతులు, బత్తాయి రైతులు, తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆడిటోరియం ఆవరణలో ఏర్పాటు చేసిన వివిధ రకాల స్టాళ్లను మంత్రి ప్రారంభించారు.

# ప్రైవేటు పాఠశాలల్లో పుస్తకాల దందా...!

**మొదటి పేజీ తరువాయి...**

చితికి పోతున్నారు. ప్రభుత్వ పుస్తకాలకు అదనంగా వర్క్ బుక్స్ పేరుతో అవసరం లేకున్నా తప్పనిసరిగా పుస్తకాలు కొనాలని యాజమాన్యాలు చేస్తున్నారు. తల్లిదండ్రులు చేసేది ఏమీ లేక మౌనంగా భరిస్తున్నారు.

ప్రభుత్వం సూచించిన పుస్తకాలు నోట్ బుక్స్ కొనుగోలుకు పెద్దగా భారం లేకున్నా, ప్రైవేట్ యాజమాన్యాలు ఎంపిక చేసిన పుస్తకాలు కొనాలంటే తల్లిదండ్రులకు భారంగా మారింది. పలు కార్పొరేట్, ప్రైవేట్ పాఠశాలలు పాఠశాల సమీపంలో దుకాణాలు ఏర్పాటు చేసి మరీ పుస్తకాలు విక్రయిస్తున్నారు. మరికొన్ని పాఠశాలలు ఏకంగా పాఠశాల ఆవరణలోనే అమ్మకాలు జరుపుతున్నారు.. ప్రైవేటు యాజమాన్యాలు పబ్లిషర్ తో చేతులు కలిపి పుస్తకాలను ఇష్టానుసారంగా అధిక ధరలకు అమ్ముతూ సొమ్ము చేసుకుంటున్నారు.పదింతల అధిక ధరలకు విక్రయిస్తూ ఎమ్మార్పీ పై ఒక్క పైసా తగ్గకుండా అమ్మకాలు చేస్తూ అందిన కాడికి దోచుకుంటున్నారు.. పాఠశాల ఆవరణలో పుస్తకాలు అమ్మ రాదని, చెప్పిన వద్దే పుస్తకాలు కొనాలని ఒత్తిడి చేయవద్దని నిబంధన ఉన్నాయి. నిబంధన తుంగలో తొక్కుతూ తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నాయి. ప్రైవేటు పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల



సంఖ్యకు ఆనుగుణంగా పాఠ్యపుస్తకాల విక్రయాలను లెక్కిస్తే ఏటా కోట్ల రూపాయల వ్యాపారం జరుగుతున్నట్లు తెలుస్తుంది.

**రసీదులు ఉండవు**

ప్రైవేటు పుస్తకాల అమ్మకాల్లో స్కూల్ యాజమాన్యాలు ఎక్కడ లెక్కలు, రసీదులు కనిపించకుండా జాగ్రత్త పడుతున్నారు. చాలా పాఠశాలల్లో నగదు రూపంలో డబ్బులు స్వీకరిస్తున్నారు. పుస్తకాల కొనుగోలుకు సంబంధించిన బిల్లులు ఇవ్వడం ఇవ్వకుండా వ్యాపారం గుట్టుగా చేస్తున్నారు. ఎవరైనా రసీదులు కావాలని ప్రశ్నిస్తే తెల్ల కాగితంపై సంతకం పెట్టి ఇస్తున్నారు.. ప్రైవేట్ యాజమాన్యాల దోపిడీ బయటపడకుండా గుట్టుగా వ్యాపారం చేస్తున్నారు.

**పట్టింపు లేని అధికారులు**

ప్రైవేటు పాఠశాలల దోపిడీని నియంత్రించాల్సిన అధికారులు పట్టించుకోవడంలేదని ఆరోపణలు ఉన్నాయి. సంబంధిత విద్యాశాఖ అధికారుల పర్యవేక్షణ పూర్తిగా కరువైంది. అధికారులు చూసి చూడనట్టు ఉండటం తో ప్రైవేటు దోపిడీ అడ్డు అదుపు లేకుండా పోతుంది. కళ్ల ముందే పుస్తకాల దందా నడుస్తున్న చర్యలు తీసుకోవడంలో విఫలం అవుతున్నారు. ఫిర్యాదు చేస్తే తప్ప అధికారుల్లో కదలడం లేదు. ఫిర్యాదులపై తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాల్సిన అధికారులు నామమాత్ర తనిఖీలతో సరి పెడుతున్నారు. అధికారులు చూసి చూడనట్టు వ్యవహరిస్తుండడంతో ప్రైవేటు దోపిడీకి అదుపు లేకుండా పోతుంది.

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY



# కలెక్టరేట్‌ను అన్ని హంగులతో ప్రారంభానికి సిద్ధం చేయండి..

**యుద్ధ ప్రాతిపదికన పనులన్నీ పూర్తి కావాలి**

**కరీంనగర్ కలెక్టర్ చిత్రా మిశ్రా**



**కరీంనగర్ అక్షిత బ్యూరో:** నూతన కలెక్టరేట్ భవనాన్ని అన్ని హంగులతో ప్రారంభానికి సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో శనివారం పోలీస్ కమిషనర్ గౌష్ ఆలంతో కలిసి నూతన కలెక్టరేట్ భవన నిర్మాణ పనులను ఆమె క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ ప్రధాన గేటు, కాంపౌండ్ వాల్ నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించిన కలెక్టర్, రోడ్లు-భవనాల శాఖ అధికారులకు, కాంట్రాక్టర్‌కు పలు సూచనలు చేశారు. మిగిలిన పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి, ప్రారంభోత్సవానికి ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూడాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి పర్యటనకు ముందే అన్ని అభివృద్ధి, మౌలిక సదుపాయాల పనులు పూర్తవ్వాలని స్పష్టం చేశారు.అనంతరం ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో ఏర్పాటు చేస్తున్న హెలిప్యాడ్ ప్రాంతాన్ని పరిశీలించి, భద్రతా ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. కలెక్టరేట్‌లోని హెలిప్యాడ్ నుంచి అంబేద్కర్ స్టేడియం వరకు ఉండే రోడ్డు మార్గాన్ని పరిశీలించి, రాకపోకలు సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా భద్రత, ట్రాఫిక్ నిర్వహణ, ప్రోటోకాల్ ఏర్పాట్లు, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా తీసుకోవాల్సిన చర్యలపై జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) డి.శ్రీనివాస్ రెడ్డి, ఆర్ అండ్ బి శాఖ ఈఈ నరసింహాచారి, కరీంనగర్ టౌన్ ఏసిపి వెంకటస్వామి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# చిక్కాల అశ్విన్ రావు మృతి పట్ల కేటీఆర్ సంతాపం

**సెస్ చైర్మన్ చిక్కాల రామారావు కుటుంబాన్ని పరామర్శించిన కేటీఆర్**




**రాజన్న సిరిసిల్ల, అక్షిత:** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సెస్ చైర్మన్ చిక్కాల రామారావు కుటుంబాన్ని శనివారం పరామర్శించారు. చిక్కాల రామారావు తనయుడు అశ్విన్ రావు ఆకస్మిక మృతి పట్ల తీవ్ర కేటీఆర్ సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా చిక్కాల రామారావు కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అశ్విన్ రావు మృతి కుటుంబానికి తీరని లోటని పేర్కొన్న కేటీఆర్, వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని ఆకాంక్షించారు. ఈ క్లిష్ట సమయంలో కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.అశ్విన్ రావు ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# తెలంగాణలో విద్యా హక్కు చట్టాన్ని వెంటనే అమలు చేయాలి బీఎస్పీ నిరసన




**వరంగల్, అక్షిత బ్యూరో:** తెలంగాణ రాష్ట్రంలో రైట్ టు ఎడ్యుకేషన్ విద్యా హక్కు చట్టాన్ని వెంటనే అమలు చేయాలని బీఎస్పీ జిల్లా అధ్యక్షులు బన్న నాగరాజు ఆధ్వర్యంలో వరంగల్ కాశిబుగ్గ జంక్షన్ అంబేద్కర్ స్టాచ్ దగ్గర నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరంగల్ జిల్లాలోని ప్రైవేట్ స్కూల్లో యజమాన్యం విద్యార్థుల తల్లిదండ్రుల నుండి అధిక ఫీజులు దోపిడి చేస్తున్న ప్రైవేట్ స్కూల్ యజమాన్యం స్కూల్లో చదివే పిల్లలు బుక్స్ డ్రెస్సు షూస్ ఇలా ప్రతి ఒక్కటి తమ దగ్గర్నే కొనాలని ప్రైవేట్ స్కూల్ యజమాన్యాలు దౌర్జన్యం చేస్తున్నాయి తెలంగాణలో ప్రతి ప్రైవేట్ స్కూల్లో బీసీ ఎస్సి ఎస్టి బడుగు బలహీన వర్గాల పిల్లలకు 25% ఉచితంగా విద్యను అందియాలని తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలుపరచకపోవడం తనే విద్యాశాఖ మంత్రిగా ఉండి ప్రైవేట్ స్కూల్ యజమానులతో ఒక కమిటీ వేసి ఫీజుల నియంత్రణ చేయకపోవడం సిగ్గుచేటనీ సీఎం వెంటనే రైట్ టు ఎడ్యుకేషన్ విద్య హక్కు చట్టాన్ని వెంటనే అమలుపరిచి ప్రైవేటు స్కూల్లో చదివే పిల్లలకు 1.వ తరగతి నుండి 10.వ తరగతి వరకు పిల్లల ఫీజుల నియంత్రణ తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అన్ని ప్రైవేట్ స్కూళ్లకు ఒకే ధరల పట్టిక అమలు చేయాలనీ లేనిపక్షంలో బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేయబడుదామని వ్యాఖ్యానించారు.

ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు జన్ను అనిల్ కుమార్, మనోహర్, మహేందర్ ,ఎస్ డి సాదిక్ ఉపాధ్యక్షులు లోకేష్, రాంబాబు బిఎస్పి నాయకులు పాల్గొన్నారు

# ఎల్.ఎమ్.డి జడ్పీ హైస్కూల్‌లో బీజేపీ శ్రేణుల ఆధ్వర్యంలో స్వచ్ఛ పాఠశాల




**మానకొండూర్ అక్షిత న్యూస్:** దేశాభివృద్ధి, సేవా స్వర్ణత దిశగా భారత ప్రధాని నరేంద్ర మోదీ ప్రజాసేవలో 12 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా , కరీంనగర్ పార్లమెంటు సభ్యులు , కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ పిలుపుమేరకు శనివారం స్థానిక ఎల్.ఎమ్.డి కాలనీలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు 'స్వచ్ఛ పాఠశాల' కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాల ఆవరణను పరిశుభ్రంగా ఉంచడం ద్వారా విద్యార్థులకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించవచ్చనే ఉద్దేశంతో బిజెపి శ్రేణులు శ్రమదానాన్ని చేపట్టారు.

ఈ సందర్భంగా బీజేపీ శ్రేణులు పరిసరాలను శుభ్రం చేసి, పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని ఊడ్చి వేసారు.కేవలం ప్రభుత్వాలపైనే ఆధారపడకుండా, ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా శ్రమదానం చేయాలని వారుపిలుపునిచ్చారు .విద్యార్థులు చదువుకునే విద్యాసంస్థలు దేవాలయాలతో సమానం అని. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే విద్యార్థులకు ఏకాగ్రత, మంచి ఆరోగ్యం సిద్ధిస్తాయని ,రాబోయే రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలతో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని బిజెపి నాయకులు కార్యకర్తలు ఈ సందర్భంగా చెప్పారు. ఈ ప్రోగ్రాం లో బీజేవైఎం నాయకులు దురిశెట్టి అజయ్, కుంట మల్ల ప్రేమ్ చంద్, చిందం అంజి, బూడిద శివ తదితరులు పాల్గొన్నారు.

# జువ్వా లక్ష్మీనారాయణ ధన్యజీవి

**సంతాన సభలో పలువురు వక్తలు...**

**సత్తుపల్లి, అక్షిత న్యూస్:** వ్యవసాయ కుటుంబంలో జన్మించి ఉపాధ్యాయునిగా కవిగా భిన్న రంగాలలో కృషిచేసిన జువ్వా లక్ష్మీనారాయణ ధన్యజీవి అని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం సత్తుపల్లి యూనిట్ అధ్యక్షులుఎస్.కేశవరెడ్డి అన్నారు. శనివారం సత్తుపల్లి లో జి.వి.రమణ నిర్వహణలో జరిగిన సంతాప సమావేశంలో తొలుత లక్ష్మీనారాయణ మృతి పట్ల నివాళి ఘటించి మౌనం పాటించారు. అనంతరం సమావేశంలో పాల్గొన్న పలువురు లక్ష్మీనారాయణతో



తమకు గల అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు.ప్రభుత్వ ఉపాధ్యాయునిగా తన బాధ్యతలను నిర్వర్తించి ఉద్యోగ విరమణ అనంతరం సాహిత్యం పట్ల ఆకర్షితుడై పలు పుస్తకాలు రచించి,ప్రచురించారని అన్నారు. కవిగా సామాజిక బాధ్యతను సైతం స్వీకరించి నేటి తరానికి ఆదర్శంగా నిలిచారని లక్ష్మీనారాయణ గురించి పేర్కొన్నారు.ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘ నాయకులు కేశవరెడ్డి,వి.యస్.ప్రకాశరావు,జి.కృష్ణయ్య, చెన్నారెడ్డి, సాంబశివరెడ్డి,చల్లగుళ్ల అప్పారావు, బూరుగు దాసు,నల్లంటినర్సయ్య,జి.వి.రమణ,మధుసూదన రాజు, రామిశెట్టి సుబ్బారావు,సుందరయ్య,సాధు యోగానంద్ తదితరులు పాల్గొని తమ సంతాపాన్ని తెలియచేసారు.

## డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు ఘన స్వాగతం



**కరీంనగర్ అక్షిత బ్యూరో:** మంచిర్యాల జిల్లా పర్యటనకు వెళ్తూ మార్గమధ్యంలో కరీంనగర్ చేరుకున్న ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కొద్దిసేపు ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో ఆగారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్‌కు జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం, ఇతర ఉన్నతాధికారులు ఘన స్వాగతం పలికారు. అనంతరం వారితో కలిసి జిల్లాలోని తాజా పరిస్థితులు, జరుగుతున్న అభివృద్ధి పనులు, ప్రజా సంక్షేమ కార్యక్రమాల అమలుపై సమీక్ష నిర్వహించారు. జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సూచించారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు సమర్థవంతంగా చేరేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, శ్రీనివాస్ రెడ్డి, డీఆర్వో స్వామి, మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నరసన్న, అర్బన్ బ్యాంక్ చైర్మన్ కర్ర రాజశేఖర్, ఆర్డీవో షర్మిలతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## పెండింగ్ బిల్లుల కోసం తెలంగాణ కాంట్రాక్టర్ల 'చలో హైదరాబాద్' మహాసభ..



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి:** హైదరాబాద్ మాదాపూర్ బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా భవనంలో కాంట్రాక్టర్ల పేండింగ్ బిల్లులు చెల్లించాలని చలో హైదరాబాద్ మహసభను విజయవంతం చేయాలని చలో హైదరాబాద్ మహసభ పోస్టర్ ను ఆవిష్కరించారు.. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కాంట్రాక్టర్లు మాట్లాడుతూ తెలంగాణవ్యాప్తంగా ఐదు నుంచి కోటి రూపాయల లోపు పనులు చేసే చిన్న తరహా కాంట్రాక్టర్లే అత్యధికంగా ఉన్నారు. పెద్ద పెద్ద బిల్డర్లకు ఆర్థిక వెసులుబాటు ఉన్నప్పటికీ, అప్పులు తెచ్చి పనులు చేసిన మధ్యతరగతి కాంట్రాక్టర్ల పరిస్థితి మాత్రం అత్యంత దయనీయంగా మారిందన్నారు. ఐదేళ్లుగా ఓపిక పట్టాం. ఉన్న ఆస్తులు, ఇళ్లు తాకట్టు పెట్టాం. బ్యాంక్ బ్యాలెన్స్ అంతా శూన్యమైంది. అప్పులు ఇచ్చిన వాళ్లు ఇంటి మీదకు వస్తుంటే..
తలదాచుకోలేక, ఇంటికి వెళ్లలేక రోడ్డున పడ్డాం. ప్రభుత్వం మమ్మల్ని ఎందుకు ఇంత చిన్నచూపు చూస్తోంది?" అని కాంట్రాక్టర్లు కన్నీటిపర్యంతమవుతున్నారు.. గత ప్రభుత్వం తమ బిల్లులను పక్కన పెట్టడంతో తీవ్ర నష్టాలు చవిచూశామని, కొత్త ప్రభుత్వమైనా తమను ఆదుకుంటుందని ఆశపడ్డామని.. కానీ ఇక్కడా నిరాశే ఎదురవుతోందని వారు వాపోతున్నారు.
రాష్ట్రంలో అన్ని రకాల సంక్షేమ పథకాలకు నిధులు కేటాయిస్తున్న ప్రభుత్వం, రాత్రింబగళ్లు కష్టపడి పనిచేసిన తమ బకాయిలను ఎందుకు చెల్లించడం లేదని నిలదీస్తున్నారు.
పెండింగ్ బిల్లులు రాక, అప్పుల బాధ తాళలేక ఇటీవల నాగర్‌కర్నూల్ జిల్లాలో ఒక కాంట్రాక్టర్ ఆత్మహత్య చేసుకున్న సంఘటన వీరి దయనీయ స్థితికి అద్దం పడుతోందనీ ఆవేదన వ్యక్తం చేశారు.

# ఆర్జీకే సమస్యలపై ఎమ్మెల్యే పర్యటన..



**చిరు వ్యాపారులకు జీవనోపాధి దెబ్బతినకుండా పరిష్కారం చూపాలి ఎమ్మెల్యే..**

**త్రాగునీరు,డ్రైనేజీ,సమస్యలపై**

**చర్యలు చేపట్టాలి అధికారులకు ఆదేశం.ఎమ్మెల్యే..**

**కుత్బుల్లాపూర్,అక్షిత ప్రతినిధి :** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని రాజీవ్ గృహకల్ప ఆర్జీకే సదాయంలో నెలకొన్న పలు సమస్యలపై స్థానిక ఎమ్మెల్యే కేపీ వివేకానంద, స్థానిక మాజీ కార్పొరేటర్ కొలుకుల జగన్ శనివారం కాలనీలో పర్యటించారు. కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ధర్మారపు అంజయ్య, ప్రధాన కార్యదర్శి భూపతి రెడ్డి, కాలనీ నాయకులు, స్థానిక ప్రజలతో కలిసి సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించి అధికారులతో సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా కాలనీ వాసులు ప్రధానంగా త్రాగునీటి సరఫరాలో ఎదురవుతున్న ఇబ్బందులు, డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేకపోవడం వల్ల ఏర్పడుతున్న సమస్యలు, అలాగే జీవనోపాధి కోసం ఏర్పాటు చేసుకున్న చిరు వ్యాపారుల షాపుల తొలగింపు, సంక్షేమ సంఘం భవన నిర్మాణం,రోడ్ల తదితర అంశాలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ప్రజల నుంచి వివరాలు తెలుసుకున్న ఎమ్మెల్యే, మాజీ కార్పొరేటర్ సంబంధిత అధికారులతో కలిసి కాలనీలో పర్యటించి సమస్యాత్మక ప్రాంతాలను పరిశీలించారు.

అనంతరం ఎమ్మెల్యే కేపీ వివేకానంద మాట్లాడుతూ ప్రజలకు మౌలిక వసతుల విషయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. త్రాగునీటి కొరత, డ్రైనేజీ సమస్యలను అత్యవసరంగా పరిష్కరించి కాలనీ ప్రజలకు ఉపశమనం కల్పించాలని అధికారులను



ఆదేశించారు. ప్రజల సంక్షేమం విషయంలో నిర్లక్ష్యం సహించబోమని స్పష్టం చేశారు.

చిరు వ్యాపారుల సమస్యపై స్పందించిన ఎమ్మెల్యే, ఉపాధి కోసం చిన్న చిన్న షాపులు నిర్వహిస్తున్న వ్యాపారులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా వారి జీవనోపాధి దెబ్బతినకుండా పరిష్కారం చూపాలని కోరారు.

ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ త్రాగునీరు, డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపడతామని, అలాగే చిరు వ్యాపారుల సమస్యను సానుకూలంగా పరిశీలించి వారికి ఇబ్బందులు కలగకుండా చూడటానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, మహిళలు, చిరు వ్యాపారులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు...

## నేడే తెలంగాణ సామజిక న్యాయం రాజ్యాధికారంకై పోరాటం

**బీసీ ఎస్సి, ఎస్ టి ప్రజలు అధిక సంఖ్యలో బహిరంగ సభ కు తరలి రండి**

**బీసీ, ఎస్సి,ఎస్ టి, రాష్ట్ర అధ్యక్షులు తోట్ల ముదిరాజ్, రాష్ట్ర కార్యదర్శి గుడిసె బాలయ్య ముదిరాజ్ సారంగి లక్ష్మి కాంత్**




**మహబూబ్ నగర్, అక్షిత న్యూస్:** ఎవరి కులం ఎంతో వారికీ అంత వాటా రావాలని ఆదివారం సాయంత్రం 04:00 గంటలకు భాయ్స్ కాలేజ్ గ్రౌండ్ లో బహిరంగ పంచాయతీ ( సభ ) జరుగుతుందని రాష్ట్ర అధ్యక్షులు,కార్యదర్శి తోట్ల రాఘవేంద్ర ముదిరాజ్, గుడిసె బాలయ్య ముదిరాజ్ , రాష్ట్ర నాయకులు సారంగి లక్ష్మి కాంత్ లు పిలుపునిచ్చారు. శనివారం జిల్లా కేంద్రం లోని ప్రెస్ క్లబ్ భవనం లో మీడియా సమావేశం లో వారు మాట్లాడారు. తోట్ల రాఘవేంద్ర ముదిరాజ్ మాట్లాడుతూ రాష్టంలో బిసి, ఎస్సి, ఎస్టీ లు ఐక్యత కావాలన్నారు. కావున జిల్లాలోని భారీగా బీసీ ఎస్సి ఎస్ టి ల ప్రజలు తరాలని రావాలని నాయకులు కోరారు. విశారాధన్ రాష్ట్రము లో బీసీ ఎస్సి ఎస్టీ ప్రజలను చైతన్య పరుస్తూ రాష్ట్రము లో ప్రతిపక్షం గా నిలిచారాని కోరారు. కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం పేద ప్రజల భూములు లాక్కొని ఇబ్బంది పెడుతున్నారు అని అన్నారు. రాష్ట్రము లో బిసిలకు 42 % రిజర్వేషన్ లు అమలు చెయ్యకుండా, దొబ్బులాడుతుందని 42% రిజర్వేషన్ అమలు కోసం హైదరాబాద్ లోని ఇందిరా పార్క్ దగ్గర దర్న నిరసన కార్యక్రమం చేశామని ఈసందర్బంగా బీసీ ఎస్సి ఎస్టీ లను ఐక్యం చేశామని ఇలాంటి సమస్యలు పైన పోరాడుతున్నాట్లు వారు తెలిపారు. రాబోయే కాలంలో తెలంగాణ గడ్డ పైన బీసీ ఎస్సి ఎస్టీ ల రాజ్యం రావాలని వారు పిలుపునిచ్చారు. అలాగే ప్రతిపక్షం లేని రాష్టం గా నెలకొన్నదని ప్రతి పక్ష పాత్ర బీసీ ఎస్సి ఎస్టీ ల ( జె ఏ సి ) పని చేస్తుందని వారు వివరించారు. ఏ కార్యక్రమం లో బీసీ ఎస్సి ఎస్టీ రాష్ట్ర నాయకులు , సారంగి లక్షి కాంత్, జాంద్రా సంఘం బాలరాజ్,పాలమూరు యూనివర్సిటీ తయాప్ప, తదితరులు పాల్గొన్నారు.

## విశ్వశాంతి విద్యార్థులకు బాసర ట్రిపుల్ ఐటీలో సీట్లు

**అఖిల్, అర్భాజ్ అలీలకు ట్రిపుల్ ఐటీలో సీట్లు**





**సత్తుపల్లి, అక్షిత న్యూస్:** స్థానిక సత్తుపల్లి విశ్వశాంతి విద్యాలయానికి చెందిన విద్యార్థులు కే. అఖిల్ మరియు ఎం.డి. అర్భాజ్ అలీ చదువుల తల్లి సరస్వతి దేవి కొలువుదీరిన బాసర ట్రిపుల్ ఐటీలో సీట్లు సాధించి పాఠశాలకు గర్వకారణంగా నిలిచారు.

శుక్రవారం విడుదలైన ప్రవేశ ఫలితాల్లో ఇద్దరూ సీట్లు కైవసం చేసుకున్నారు. వీరిద్దరూ ఒకటో తరగతి నుంచి పదో తరగతి వరకువిశ్వశాంతివిద్యాలయంలోనే చదువుకున్నారు. ఇటీవల విడుదలైన పదవ తరగతి ఫలితాలలో అఖిల్ 574 మార్కులు సాధించాడు. స్థానిక ప్రభుత్వ బీసీ బాలుర వసతి గృహంలో ఉంటూ చదివిన అఖిల్, బీసీ వసతి గృహాల్లో నివసిస్తూ పదో తరగతి చదివిన విద్యార్థులలో జిల్లాలోనే అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థిగా గుర్తింపు పొందాడు. ఈసందర్భంగా ఇటీవల బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చేతుల మీదుగా రూ.10 వేల నగదు పురస్కారం, జ్ఞాపికతో పాటు సన్మానం అందుకున్నాడు.

లిపాలిసెట్ స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సాధించి సత్తుపల్లి సత్తా చాటిన అర్భాజ్ అలీలి

అదేవిధంగా ఎం.డి. అర్భాజ్ అలీ పదో తరగతిలో 573 మార్కులు సాధించడంతో పాటు ఇటీవల ప్రకటించిన తెలంగాణపాలీసెట్--2026 ఫలితాల్లో 120కి 120 మార్కులు సాధించి రాష్ట్ర ప్రథమ ర్యాంకు కైవసం చేసుకున్నాడు. ఈ విజయంతో సత్తుపల్లి ప్రాంతానికి ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చాడు. అర్భాజ్ అలీ ని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, సత్తుపల్లి ఏసీపీ వసుంధర యాదవ్ ఐపీఎస్, పోలీస్ బెటాలియన్ కమాండెంట్ అంజయ్య తదితర ప్రముఖులు సన్మానించారు. ఇద్దరు విద్యార్థులు బాసర ట్రిపుల్ ఐటీలో సీట్లు సాధించడం పట్ల విశ్వశాంతి పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. కాగా, విశ్వశాంతి విద్యాలయ విద్యార్థులు గత కొన్ని సంవత్సరాలుగా ప్రతి ఏడాది బాసర ట్రిపుల్ ఐటీలో సీట్లు సాధిస్తూ పాఠశాల ప్రతిభను చాటుతున్నారు.

# ప్రధాని మోదీ నాయకత్వంలో భారత్

# గ్లోబల్ శక్తిగా ఎదుగుతోంది




## మీడియా సమావేశంలో శాసనమండలి సభ్యులు అంజిరెడ్డి

**కరీంనగర్ అక్షిత బ్యూరో:** ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో భారతదేశం అన్ని రంగాల్లో వేగంగా అభివృద్ధి చెందుతూ ప్రపంచ వేదికపై తన ప్రభావాన్ని మరింత పెంచుకుంటూ, గ్లోబల్ శక్తిగా ఎదుగుతుందని శాసనమండలి సభ్యులు అంజిరెడ్డి అన్నారు. శనివారం కరీంనగర్ పార్లమెంట్ కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో ఎమ్మెల్సీ అంజిరెడ్డి, బిజెపి జిల్లా శాఖ ముఖ్య నాయకులతో కలిసి మాట్లాడారు. 2047 నాటికి దేశాన్ని 'వికసిత్ భారత్'గా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం కార్యాచరణను అమలు చేస్తోందని తెలిపారు. ఆ దిశలోనే మోదీ ప్రభుత్వ 12 ఏళ్ల పాలన కొనసాగిందన్నారు. ముఖ్యంగా స్వాతంత్ర్య శతాబ్ది వేడుకల నాటికి అభివృద్ధి చెందిన దేశాల సరసన భారత్‌ను నిలబెట్టాలనే దృఢ సంకల్పంతో ప్రధాని మోదీ నిరంతరం పనిచేస్తున్నారని పేర్కొన్నారు. దేశ ప్రజల సంక్షేమం, ఆర్థికాభివృద్ధి, జాతీయ భద్రత వంటి అంశాలకు సమాన ప్రాధాన్యం ఇస్తూ పాలన సాగిస్తున్నారని కొనియాడారు.గత పదేళ్లలో భారత్ సాధించిన ఆర్థిక పురోగతి ప్రపంచ దేశాల దృష్టిని ఆకర్షించిందన్నారు.. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన సంస్కరణలు, పారదర్శక పాలన, మౌలిక వసతుల అభివృద్ధి ఫలితంగానే దేశం ప్రపంచంలో నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ ఎదిగిందని తెలిపారు.దేశ భద్రత విషయంలో కేంద్రం రాజీపడే ప్రసక్తే లేకుండా మోడీ ప్రభుత్వం ముందుకు కొనసాగుతుందన్నారు.సరిహద్దుల రక్షణ, ఉగ్రవాద నిర్మూలన, అంతర్గత భద్రత బలోపేతానికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందన్నారు. దేశ సమగ్రతను కాపాడేందుకు అవసరమైన ప్రతి చర్యను ప్రభుత్వం చేపడుతోందని చెప్పారు. కీలకమైన సాహసోపేతమైన చారిత్రక బిల్లులను సాకారం చేసిన ఘనత మోడీ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు.స్వచ్ఛ భారత్ అభియాన్, జన్‌ధన్ యోజన, జీఎస్టీ, త్రిపుల్ తలాక్ రద్దు, ఆర్టికల్ 370 రద్దు, అయోధ్య నిర్మాణం, మెకిన్ ఇండియా, ఆత్మ నిర్భర్ భారత్, వందే భారత్ రైళ్లు, నేషనల్ హైవే ల నిర్మాణం లాంటి నిర్ణయాలు దేశ చరిత్రలో మైలురాళ్లుగా నిలిచాయన్నారు. మహిళా సాధికారత కోసం కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు. స్వయం సహాయక సంఘాల బలోపేతం, ఆర్థిక సహాయం, ఉపాధి అవకాశాల కల్పన ద్వారా మహిళలను స్వయం సమృద్ధి దిశగా తీసుకు వెళ్లడానికి మోడీ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందన్నారు. అదే దిశలో చట్టసభలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించాలనే ఉద్దేశంతో ముందు కొనసాగితే అడ్డుపడ్డాయన్నారు. మహిళల సంక్షేమం అభివృద్ధి పట్ల, మహిళా బిల్లును అడ్డుకున్న ప్రతిపక్ష పార్టీలకు ఉన్న చిత్తశుద్ధిని మహిళలంతా గ్రహించాలని కోరారు. చెప్పారు. మోడీ ప్రభుత్వం రైతుల సంక్షేమం, అభివృద్ధి కోసం పీఎం కిసాన్ సమ్మాన్ నిధి, పంటల బీమా, ఎరువుల సబ్సిడీ వంటి పథకాల ఆర్థిక భరోసా కల్పిస్తుందని తెలిపారు. ముఖ్యంగా రైతులకు ఎకరానికి రూ.20 వేల నుంచి రూ.24 వేల వరకు ఎరువుల సబ్సిడీ రూపంలో ప్రయోజనం అందుతోందని వివరించారు. ప్రధాని మోదీ చూపిస్తున్న మార్గదర్శకత్వంలో భారత్ ప్రపంచ అగ్రదేశాల సరసన నిలిచిందని, త్వరలోనే విశ్వ గురువు స్థాయికి భారత్ చేరుకుంటుందని ఆయన ఈ సందర్భంగా విశ్వాసం వ్యక్తం చేశారు.మీడియా సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, మేయర్ కోలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, రాష్ట్ర అధికార ప్రతినిధి, ప్రోగ్రాం మీడియా ఇన్చార్జి వికాస్ రావు, జిల్లా మాజీ అధ్యక్షులు బాస సత్యనారాయణ రావు,సీనియర్ నాయకులు గుజ్జ శ్రీనివాస్, కార్పొరేటర్ బండ రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సోమిడి గ్రామంలో కుక్కల, కోతుల బెడద



### రోడ్డుపై వెళ్తున్న వాహనదారుల వెంబడి పడుతున్న కుక్కలు

### ఇళ్లలో, దుకాణాములోకి చొరబడి వస్తువులను లాకెళ్తున్న కోతులు

### చోద్యం చూస్తున్న మున్సిపల్ అధికారులు సిబ్బంది

### భయం గుప్పిట్లో గ్రామ ప్రజలు

**కాజీపేట్, అక్షిత ప్రతినిధి :** వరంగల్ పశ్చిమ నియోజకవర్గం 62, 63 డివిజన్లో కుక్కల, కోతుల బెడద తీవ్ర స్థాయికి చేరింది. రోడ్డుపైన చెత్తాచెదారం, వ్యర్థాలు వేయడంతో కుక్కలు స్వైర విహారం చేస్తూ రోడ్డుపై వెళ్తున్న వాదనచోదకుల వెంబడి పడుతున్నాయి. రోడ్డుపై కుక్కలు వాహనదారులకు అడ్డంగా పోవడంతో ప్రమాదవశాత్తు కింద పడిపోతున్నారు. ఎన్నిసార్లు మున్సిపల్ అధికారులకు సమాచారం అందించిన పట్టించుకోవడంలేదని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల అనేక సంఘటనలు ఈ రోడ్డుపై చోటుచేసుకున్నాయి. ఈ రోడ్డు ప్రధాన రహదారి కావడంతో కాజీపేట నుండి ఇతర గ్రామాలకు వెళ్లే ప్రజలు ఈ రహదారి కుండా వెళ్తారు. పదుల సంఖ్యలో కుక్కలు ఒకచోట చేరి రోడ్డుపై వెళ్లే ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయి.

ప్రతిరోజు ప్రాణాలను గుప్పిట్లో పెట్టుకుని వాహనదారులు ఈ రోడ్డు గుండ ప్రయాణిస్తున్నారు. బల్దియా సిబ్బంది పట్టింపేలేదనట్టుగా వ్యవహరిస్తున్నారని గ్రామ ప్రజలు వాపోతున్నారు . గత కొద్ది రోజులుగా ఈ సమస్య శృతిమించడంతో స్థానికులు నానా అవస్థలు పడుతున్నారు.

పిల్లలు,వృద్దులు,మహిళలు ఇంటి నుంచి కాలు బయట పెట్టాలంటేనే జంకుతున్నారు. ఒక్కొక్కసారి కుక్కలు బాటసారులపై ఎగ పడుతుండడం , కోతులు ఇళ్లలోకి దుకాణలలోకి చొరబడుతుడా డం ,చేతిలో ఉన్న వస్తువులను లాక్కెళ్ళడంతో స్థానికులు బిక్కుబిక్కుమంటూ కాలం వెలదీస్తున్నారు.

ఇప్పటికైనా గ్రేటర్ వరంగల్ మున్సిపల్ అధికారులు కుక్కల బెడద లేకుండా తగు చర్యలు తీసుకోవాలని, రోడ్డుపై చెత్తాచెదారం వేయకుండా మున్సిపల్ సిబ్బంది తనిఖీ చేయాలని,అదే విధంగా కోతుల సమస్యలకు శాశ్వత పరిష్కారం కనుగొనలని ప్రజలు వేడుకుంటున్నారు.

## గురుకులాలలో తెలంగాణ నిరుద్యోగులకు మాత్రమే అవకాశాలు కల్పించాలి

### తెలంగాణ గురుకులాలలో ఆంధ్ర వాళ్ళ ఆధిపత్యాన్ని వ్యతిరేకించాలి



**కోదాడ అక్షిత ప్రతినిధి:** ఆంధ్ర ప్రదేశ్ కు సరిహద్దు అయి నటువంటి తెలంగాణ కోదాడ ప్రాంతంలో ఉన్నటువంటి గురుకులాలలో ఆంధ్రప్రదేశ్ కు చెందినటువంటి వాళ్ళు ఉద్యోగాలు చేస్తున్నారని, నీళ్లు, నిధులు, నియామకాలని కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో ఇప్పటికీ చిన్నచిన్న ఉద్యోగాలుగెస్ట్ పార్ట్ టైం టీచర్స్ అటువంటి ఉద్యోగాలు, కూడా ఆంధ్ర వాళ్ళు తిష్ట వేసి తెలంగాణ చెందినటువంటి నిరుద్యోగులను వారిని ఇబ్బంది గురి చేస్తున్నారని.ఇప్పటికైనా అధికారులు మేల్కొని తెలంగాణకు చెందినటువంటి నిరుద్యోగులకు అటువంటి చిన్న చిన్న ఉద్యోగాలు ఇప్పించి తెలంగాణ ప్రభుత్వం ఆకాంక్షను నెరవేర్చాలని తెలంగాణ ప్రాంతంకు చెందినటువంటి కొంతమంది నిరుద్యోగులు షేక్ మౌలాలి, జిల్లాల రాజేందర్ , మొహమ్మద్ సమీర్, జిలాని, అట్టెం వీరబాబు, వెంకటేశ్వర్లు, భూక్య గోపినాథ్. కోరుతున్నారు.

## కేటీఆర్‌ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన సంతోష్ ముదిరాజ్..



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి:** ఇటీవల విదేశీ పర్యటనను విజయవంతంగా పూర్తి చేసుకుని వచ్చిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ని నందినగర్‌లోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన శేరిలింగంపల్లి నియోజకవర్గ కొండాపూర్ డివిజన్ బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు సంతోష్ ముదిరాజ్ ఈ సందర్భంగా విదేశీ పర్యటన విజయవంతంగా పూర్తి చేసినందుకు కేటీఆర్ కి శుభాకాంక్షలు తెలియజేస్తూ, శేరిలింగంపల్లి నియోజకవర్గంలో బి ఆర్ ఎస్ పార్టీ బలోపేతం, సభ్యత్వ నమోదు కార్యక్రమాలు, ప్రజా సమస్యలు మరియు రాబోయే రాజకీయ పరిణామాలపై చర్చించారు.కేసీఆర్ ఆశయాల సాధనకు, కేటీఆర్ నాయకత్వంలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కార్యకర్తలతో కలిసి నిరంతరం కృషి చేస్తామని తెలిపారు .

## సాయినగర్‌లో ప్రజా సమస్యలపై గౌతమ్ గౌడ్ పర్యటన



**హఫీజ్ పేట్ అక్షిత ప్రతినిధి:** సాయినగర్‌లో వాటర్ వర్క్స్ మేనేజర్ గురునాథ్, ఏఈ ప్రతాప్ , వర్క్ ఇన్‌స్పెక్టర్లు దాస్ , ప్రసాద్ ల తో కలిసి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాల్లింగ్ గౌతమ్ గౌడ్ పర్యటించారు.

ఈ సందర్భంగా కాలనీ ప్రజలను కలిసి వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా నీటి సరఫరా మరియు ఇతర ఇబ్బందులపై ప్రజలు వివరించిన సమస్యలను పరిశీలించారు.ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు అధికారులతో మాట్లాడి తగిన చర్యలు తీసుకుంటామని గౌతమ్ గౌడ్ హామీ ఇచ్చారు.ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఎల్లప్పుడూ ప్రజల మధ్యలో బాల్లింగ్ గౌతమ్ గౌడ్ కి కాలనీ వాసులు ధన్యవాదాలు తెలిపారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY
జాతీయ దినపత్రిక



# నిర్దేశిత గడువు లోగా డబల్ బెడ్ రూమ్ ఇళ్ల పనులు పూర్తి చేయాలి

### ఎమ్మెల్యే కుంభం, అదనపు కలెక్టర్ భాస్కరరావు



**యాదాద్రి భువనగిరి /అక్షిత బ్యూరో:** సింగన్నగూడెం డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పెండింగ్ పనులను భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి , స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు పరిశీలించారు. శనివారం భువనగిరి మండలంలోని సింగన్నగూడెం డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కాలనీలో కొనసాగుతున్న పెండింగ్ పనులను భువనగిరి ఎమ్మెల్యే , స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు పరిశీలించారు. ఈ సందర్భంగా కాలనీలో చేపట్టాల్సిన మౌలిక వసతుల పనులు, తాగునీటి సరఫరా, విద్యుత్ సౌకర్యాలు, అంతర్గత రహదారులు తదితర అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి సంబంధిత అధికారులకు అవసరమైన సూచనలు చేశారు. పెండింగ్‌లో ఉన్న పనులను వేగవంతం చేసి, నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. లబ్ధిదారులకు అన్ని మౌలిక సదుపాయాలు అందుబాటులోకి వచ్చేలా సంబంధిత అధికారులు పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ శ్రీవాణి రవికుమార్ ,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారిపై అత్యాచారం చేసిన కామాంధుడిని కఠినంగా శిక్షించాలి..!

### ఐద్వా పట్టణ కార్యదర్శి డి సీతాలక్ష్మి...

### చిన్నారిపై అత్యాచారం ఘటనపై ఐద్వా ఆధ్వర్యంలో నిరసన..



**భద్రాచలం అక్షిత న్యూస్ :** ఖమ్మం జిల్లాలో 12 సంవత్సరాల చిన్నారిపై అత్యాచారం చేసి హత్యాయత్నానికి పాల్పడిన కామాంధుడిని ఫాస్ట్ ట్రాక్ కోర్టులో విచారించి కఠినంగా శిక్షించాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం పట్టణ కార్యదర్శి డి సీతాలక్ష్మి డిమాండ్ చేశారు. శనివారం ఐద్వా ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకురాలు నాదెండ్ల లీలావతి అధ్యక్షతన జరిగిన సభలో డి సీతాలక్ష్మి మాట్లాడారు. ముక్కుపచ్చలారని చిన్నారి వేసవి సెలవుల నేపథ్యంలో తన తాత వద్ద గడిపేందుకు వచ్చిందని అన్నారు. అటువంటి చిన్నారిపై అగత్యానికి పాల్పడ్డ వ్యక్తి తన రాక్షసత్వాన్ని చూసి భయపడి కేకలు వేసిన చిన్నారిని ఐదంతస్తుల డాబా పై నుండి తోసేసి చంపాలని ప్రయత్నించాడని అన్నారు. వెంటనే స్థానికులు చూసి ఆసుపత్రికి తరలించడంతో చిన్నారికి ప్రాణాపాయం తప్పిందని ఇప్పటికీ తన ఆరోగ్యం విషమంగానే ఉందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రానికి చెందిన ముగ్గురు మంత్రులు ఉన్న ఖమ్మం ప్రాంతంలోనే ఇటువంటి దుర్ఘటన చోటు చేసుకోవడం ప్రభుత్వానికి అవమానమని అన్నారు. 24 గంటల్లోనే నిందితుడిని పట్టుకున్న పోలీసులు అభినందినీయులని ఇదే స్ఫూర్తితో వీలైనంత త్వరగా కేసు విచారణ పూర్తి చేసి నిందితుడిని కఠినంగా శిక్షించేలా పోలీస్ సిబ్బంది చర్యలు తీసుకోవాలని కోరారు. దేశంలో మనువాదుల పాలన ప్రారంభమైన నాటి నుండి ఆడపిల్లలకు రక్షణ లేకుండా పోతుందని సీతా లక్ష్మీ ఆవేదన వ్యక్తం చేశారు. ఎక్కడో ఉత్తర ప్రదేశ్ బీహార్ వంటి రాష్ట్రాలలో జరిగే మానవీయ ఘటనలు ఇప్పుడు మన కళ్ళముందే జరుగుతున్నాయని అన్నారు. ఆడపిల్లలకు తమ స్వయ రక్షణ కోసం ప్రభుత్వాలు ప్రత్యేక శిక్షణ నిర్వహించాలని సీతాలక్ష్మి డిమాండ్ చేశారు. మానసిక ధైర్యం పెంపొందించుకునేందుకు సెమినర్లు అవగాహన సదస్సులు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐద్వా నాయకులు జీవనజ్యోతి,ఎర్రంశెట్టి పూర్ణిమ, పుస్తెల జ్యోతి, ఎం, సుబ్బలక్ష్మి, కొత్త సీతా మహాలక్ష్మి,తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల జిల్లాలో మాదక ద్రవ్యాల నిర్మూలనకు జగిత్యాల ఐయంఎ ముందడుగు




### ఐయంఎ చేపట్టే యాంటీ డ్రగ్ 3కే రన్ కరపత్రాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే డాక్టర్ యం.సంజయ్ కుమార్

**జగిత్యాల అక్షితబ్యూరో:** ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐయంఎ), జగిత్యాల శాఖ ఆధ్వర్యంలో జూన్ 26, 2026 న నిర్వహించనున్న “యాంటీ డ్రగ్ 3కే రన్” కరపత్రాన్ని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ఆవిష్కరించారు

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, యువతను లక్ష్యంగా చేసుకుని సమాజాన్ని పట్టి పీడిస్తున్న మాదకద్రవ్యాల వ్యసనం దేశ భవిష్యత్తుకు తీవ్రమైన ముప్పుగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. డ్రగ్స్ దుర్వినియోగంపై ప్రజల్లో, ముఖ్యంగా యువతలో అవగాహన పెంపొందించేందుకు ఐఎంఏ జగిత్యాల చేపట్టిన ఈ కార్యక్రమాన్ని ఆయన అభినందించారు. సమాజంలో ఆరోగ్యకరమైన జీవన విధానాలను ప్రోత్సహించేందుకు వైద్యులు ముందుకు రావడం ప్రశంసనీయమని పేర్కొన్నారు.

”రన్ స్ట్రాంగ్ -- లివ్ ఫ్రీ, సే నో టు డ్రగ్స్”లి అనే నినాదంతో నిర్వహించనున్న ఈ 3కే రన్ పాత బస్టాండ్ దగ్గర లోని శ్రీ వివేకానంద మినీ స్టేడియం నుండి ఐఎంఏ భవన్ వరకు జరగనుంది. విద్యార్థులు, యువత, వైద్యులు, ప్రజా ప్రతినిధులు మరియు అన్ని వర్గాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని మాదకద్రవ్యాల వ్యతిరేక సందేశాన్ని సమాజానికి చాటాలని ఆయన పిలుపునిచ్చారు..

డాక్టర్ ఆకుతోట శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ.... డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని తెలిపారు. యువతను వ్యసనాల బారిన పడకుండా కాపాడేందుకు ప్రజల్లో చైతన్యం తీసుకు రావడం కోసం ఈ అవగాహన పరుగు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.

మాదకద్రవ్యాల నిర్మూలనకు సమాజంలోని ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని, యువత ఆరోగ్యవంతమైన భవిష్యత్తు కోసం డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని సంకల్పిద్దామని వారు పిలుపు నిచ్చారు. ఈ యాంటీ డ్రగ్ 3కే రన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ఐఎంఏ జగిత్యాల కార్యదర్శి డాక్టర్ ఆకుతోట శ్రీనివాస రెడ్డి, కోశాధికారి డాక్టర్ కోటగిరి సుధీర్ కుమార్, డాక్టర్ వడ్లూరి శ్రవణ్ కుమార్, డాక్టర్ బండెల విజయ్, డాక్టర్ ఇనుగుర్తి రాజశేఖర్ పాల్గొన్నారు.

# జనగామ జిల్లాలో నాబార్డ్ నూతన జిల్లా అభివృద్ధి అధికారి కార్యాలయం ప్రారంభం

### బి. ఉదయ్ భాస్కర్, నాబార్డ్ తెలంగాణ ప్రాంతీయ కార్యాలయ ప్రధాన మహా ప్రబంధకుల చేతుల మీదుగా ప్రారంభం

### పశుల విజయ్ కుమార్ జనగామ జిల్లా నాబార్డ్ అభివృద్ధి అధికారిగా నియామకం



**జనగామ అక్షిత బ్యూరో :** జనగామ జిల్లాలో నాబార్డ్ జిల్లా అభివృద్ధి అధికారి నూతన కార్యాలయాన్ని ఈ రోజు అధికారికంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి బి. ఉదయ్ భాస్కర్, నాబార్డ్ తెలంగాణ ప్రాంతీయ కార్యాలయ ప్రధాన మహా ప్రబంధకులు, ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జిల్లాలోని వివిధ ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు, బ్యాంకింగ్ రంగ ప్రతినిధులు మరియు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు కార్యక్రమంలో పాల్గొన్నారు.



ఈ కార్యక్రమంలో ఎల్‌డీఎం సత్యనారాయణ మూర్తి, డీఆర్‌డీఏ నూర్ ఉద్దీన్, తెలంగాణ గ్రామీణ బ్యాంకు ప్రాంతీయ మేనేజర్ ఉదయ్ ముక్తాపురం, వరంగల్ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ప్రధాన కార్యనిర్వాహణ అధికారి వజీర్ సుల్తాన్ పాల్గొన్నారు.

అలాగే స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులుగా మారి సంస్థ డైరెక్టర్ జయరామారావు, వెంకట్, సిరి-శ్రీనివాస్, కొమురయ్య, స్పందన సంస్థ సోమయ్య, శాంతి సంస్థ సుధాకర్ హాజరయ్యారు.

జిల్లాలో వివిధ అభివృద్ధి ప్రాజెక్టులను సమర్థవంతంగా అమలు చేయడానికి, అలాగే నాబార్డ్ సేవలను ప్రజలకు మరింత చేరువ చేయడానికి పశుల విజయ్ కుమార్ గారిని నాబార్డ్ జిల్లా అభివృద్ధి అధికారిగా జనగామ జిల్లాకు నియమించినట్లు తెలిపారు.

ఈ సందర్భంగా బి. ఉదయ్ భాస్కర్ మాట్లాడుతూ, జనగామలో నూతన కార్యాలయం ఏర్పాటు చేయడం ద్వారా నాబార్డ్ సేవలు ప్రజలకు మరింత సులభంగా అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. బ్యాంకింగ్ వ్యవస్థను మరింత బలోపేతం చేయడం, గ్రామీణాభివృద్ధికి ఊతమివ్వడం, రైతులు, స్వచ్ఛంద సంస్థలు మరియు బ్యాంకింగ్ రంగానికి అవసరమైన సహకారం అందించడం నాబార్డ్ ప్రధాన లక్ష్యమని వివరించారు.

గ్రామాల అభివృద్ధి, జీవనోపాధి అవకాశాల పెంపు, గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధి వంటి రంగాల్లో నాబార్డ్ కీలక పాత్ర పోషిస్తోందని ఆయన తెలిపారు. ప్రజలకు, స్వచ్ఛంద సంస్థలకు మరియు బ్యాంకింగ్ వ్యవస్థకు అన్నివిధాలా నాబార్డ్ సహకారం కొనసాగుతుందని పేర్కొన్నారు.

# రాజ్యాంగ సంస్థలను బలహీనపరుస్తున్న కేంద్రం

### సర్‌పై బూత్ లెవల్ ఏజెంట్లు అప్రమత్తంగా ఉండాలి

### అవగాహన శిబిరంలో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి

**మానకొండూర్ అక్షిత న్యూస్:** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం ప్రజాస్వామ్య సంస్థలను బలహీనపరుస్తోందని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎస్సీ సెల్ చైర్మన్, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ విమర్శించారు.

శనివారం తిమ్మాపూర్ మండలం కొత్తపల్లి గ్రామంలోని సాయిరాం గార్డెన్‌లో సర్ పై నిర్వహించిన బూత్ లెవల్ ఏజెంట్ల అవగాహన శిబిరానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రధాని మోడీ అనుసరిస్తున్న విధానాల వల్ల రాజ్యాంగబద్ధ సంస్థల స్వతంత్రతపై ప్రశ్నలు తలెత్తుతున్నాయని,ఇలాంటి తరుణంలో ప్రజాస్వామ్య విలువలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపైనా ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ అనుకూలురను, మైనార్టీ వర్గాలకు చెందిన వారిని ఓటర్ల జాబితా నుంచి తొలగించే కుట్రలో భాగంనే ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ చేపట్టిందని ఆయన ఆరోపించారు. సర్ పై కాంగ్రెస్ పార్టీకి చెందిన బూత్ లెవల్ ఏజెంట్లు అప్రమత్తంగా ఉండాలని, ఆదమరిస్తే పార్టీకి అపార నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.ఓటరు జాబితా ప్రజాస్వామ్యానికి పునాది వంటిదని, ప్రతి అర్హుడైన పౌరుడి పేరు ఓటరు జాబితాలో ఉండేలా చూడాల్సిన బాధ్యత బూత్ స్థాయి కార్యకర్తలపై ఉందన్నారు. గ్రామాలు, వార్డుల్లో ఇంటింటికీ వెళ్లి ఓటరు జాబితాలను పరిశీలించి, కొత్తగా అర్హత పొందిన యువత పేర్లు నమోదు చేయించడం,



మరణించిన లేదా ఇతర ప్రాంతాలకు మారిన వారి వివరాలను గుర్తించడం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు.అనంతరం ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ పై కాంగ్రెస్ పార్టీ బూత్ లెవల్ ఏజెంట్లకు మానకొండూర్ నియోజకవర్గ సమన్వయకర్త, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అవగాహన కల్పించారు. సర్ లోని వివిధ అంశాలపై వివరిస్తూ పూర్తిస్థాయిలో అవగాహన కల్పించారు. అంతే కాకుండా బీఎల్ఏలు, కాంగ్రెస్ పార్టీ నాయకుల సందేహాలను నరేందర్ రెడ్డి నివృత్తి చేశారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జీ కూన శ్రీశైలం గౌడ్, పీసీసీ సభ్యుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్, సుధగోని లక్ష్మీనారాయణ గౌడ్, తిమ్మాపూర్, ఇల్లంతకుంట, బెజ్జంకి, గన్నేరువరం,మానకొండూర్, శంకరపట్నం మండలాల పార్టీ అధ్యక్షులు బండారి రమేశ్, కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, లింగాల శ్రీనివాస్, బొడ్డు సునిల్, ద్యావ శ్రీనివాస్ రెడ్డి, బండారి తిరుపతి, పార్టీ మండల పార్టీ మాజీ అధ్యక్షులు మోరపల్లి రమణారెడ్డి, నందగిరి రవీంద్రచారి, ముస్కు ఉపేందర్ రెడ్డి, ముక్కిస రత్నాకర్ రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్లు పులి కృష్ణ, మద్రి ఓదెలు యాదవ్, పార్టీ నాయకులు గోపు మల్లారెడ్డి, తుమ్మనపల్లి శ్రీనివాసరావు, మామిడి అనిల్, కంది అశోక్ రెడ్డి, టి.రమేశ్, చింతల లక్ష్మారెడ్డి, తొర్తి అరవింద్ తోపాటు పార్టీ జిల్లా నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, సర్పంచులు, ఉప సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.



# గిరిజన మహిళలపై అక్రమ కేసులు పెట్టడం సరికాదు

### ప్రగతిశీల మహిళా సంఘ( పి ఓ డబ్ల్యు ) రాష్ట్ర మాజీ కార్యదర్శి' చంద్ర అరుణ

**సత్తుపల్లి, అక్షిత న్యూస్:** సత్తుపల్లి మండలం కాకరపల్లి బీట్ లో గుడిపాడు గిరిజనులు గత 25 సంవత్సరాల నుండి పోడు వ్యవసాయం చేస్తున్నారు. వారికి పూర్తిస్థాయిలో పట్టాలివ్వకుండా ఫారెస్ట్ అధికారులు నిరంతరం గిరిజన మహిళలపై దౌర్జన్యాలు,దాడులు చేస్తూ అక్రమ కేసులు బనాయించటం సరైనది కాదని అక్రమ కేసులు వెంటనే ఉపసంహరించుకోవాలని ప్రగతిశీల మహిళా సంఘం( పి ఓ డబ్ల్యు) రాష్ట్ర మాజీ కార్యదర్శి చంద్ర అరుణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శనివారం గుడిపాడు లో జరిగిన జనరల్ బాడీ సమావేశంలో పాల్గొన్న ఆమె మాట్లాడుతూ ఫారెస్ట్ అధికారులు మహిళలపై నిరంతర దాడులు జరుపుతున్నారని అనేక సంవత్సరాలుగా సాగు చేసుకుంటున్న పోడు భూములకు పట్టాలు ఇవ్వకుండా 85 ఎకరాలలో 60 ఎకరాలకు పట్టాలు ఇచ్చి మిగిలిన 25 ఎకరాలకు ఫారెస్ట్ అధికారులు ప్రభుత్వ అధికారులు అడ్డుపడటం సరైనది కాదని 25 ఎకరాలలో పేద గిరిజనులు పొట్టకూటి కోసం పంటలు వేస్తున్నా







ఫారెస్ట్ అధికారుల అత్యుత్సాహంతో నిరంతరం పంటలను ధ్వంసం చేస్తున్నారని ఆమె అన్నారు. జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నా గిరిజనులపై ఫారెస్ట్ అధికారుల దాడులు ఆపలేకపోతున్నారని గిరిజనులు సాగు చేసిన పోడు భూములకు పట్టాలు ఇవ్వటం లేదని అన్నారు.ఫారెస్ట్ అధికారుల దౌర్జన్యాలను తక్షణమే ఖండిస్తూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆదివాసీలకు పోడు భూములలో కందకాలు తీసే గిరిజన వ్యతిరేక చర్యలను విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఆదివాసీ గిరిజనులపై పెట్టిన అక్రమ కేసులు తక్షణమే ఎత్తివేయాలని, సర్వే చేసి పట్టాలివ్వకుండా ఉన్న పోడు భూములకు వెంటనే పట్టాలు ఇవ్వాలని, గిరిజన మహిళలపై దాడులు నిర్వహించిన ఫారెస్ట్ అధికారులపై తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పి ఓ డబ్ల్యు రాష్ట్ర కార్యదర్శి శిరోమణి, కోశాధికారి ఝాన్సీ, రాష్ట్ర నాయకులు దుర్గ, సరోజినీ, పద్మ, కల్లూరు డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు వెంకట నరసమ్మ, పరిమళ,సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి వర్గ సభ్యులు అమర్లపూడి శరత్, అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం డివిజన్ అధ్యక్షుడు ఒగ్గు నాగిరెడ్డి, దుర్గా చెల్లమ్మ రమణ శ్రీనివాసరావు రజిని రంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన నిరు ద్యోగ యువతీ యువకులకు ఐటిసి ఆధ్వర్యంలో శిక్షణ



**భద్రాచలం అక్షిత న్యూస్ :** గిరిజన నిరుద్యోగ యువతీ, యువకులకు భద్రాచలం ఐటిడిఏ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వైటీసీ శిక్షణా కేంద్రంలో 18 నుండి 33 సంవత్సరాల వయస్సు గల ఎస్టీ యువతీ, యువకులకు మాత్రమే ఉచిత శిక్షణ అందించి ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుందని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ శనివారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు..

**ప్రస్తుతం కంప్యూటర్ కోర్సు --1 బ్యాచ్**

బ్యూటీషియన్ కోర్సు --2 బ్యాచ్‌లు మాత్రమే సీట్లు మిగిలి ఉన్నాయని ఉచిత భోజనం �c వసతి శిక్షణ అనంతరం సర్టిఫికెట్ ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుందని ఆయన అన్నారు. ఆసక్తిగల గిరిజన నిరుద్యోగ యువతీ యువకులు ఈ నెల 20వ తేదీ లోగా తమ లగేజ్‌తో నేరుగా వైటీసీ శిక్షణా కేంద్రానికి వచ్చి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని, రిజిస్ట్రేషన్ పూర్తయిన వెంటనే తరగతులు ప్రారంభమవుతాయని ఆయన చెప్పారు .

# కీ.శే. కుంజా బొజ్జికి తగిన గుర్తింపు ఇవ్వాలి

### బీజేపీ ఎస్టీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజ సంతోష్ .....



**భద్రాచలం అక్షిత న్యూస్ :** భద్రాచలం నియోజకవర్గానికి మూడు సార్లు శాసనసభ్యుడిగా ఎన్నికై ప్రజా సేవలో విశేష కృషి చేసిన ఆదివాసీ నాయకుడు కీ.శే. కుంజా బొజ్జి కి తగిన గుర్తింపు ఇవ్వాల ని బీజేపీ ఎస్టీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా సంతోష్ పేర్కొన్నారు.

కుంజా బొజ్జి 1985, 1990, 1995 సంవత్సరాల్లో భద్రాచలం నియోజకవర్గ ప్రజల ఆశీస్సులతో ఎమ్మెల్యేగా ఎన్నికై ప్రాంత అభివృద్ధికి విశేష సేవలందించారని తెలిపారు. భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి అభివృద్ధి, ఐటిడిఏను భద్రాచలానికి తీసుకురావడంలో కీలక పాత్ర, కరకట్ట నిర్మాణం, పలు కాలనీల ఏర్పాటు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల అభివృద్ధి, గురుకుల పాఠశాల ఏర్పాటు, నెహ్రూ మార్కెట్ నిర్మాణం వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలలో ఆయన కృషి చిరస్మరణీయమని అన్నారు.

రాజకీయాలకు అతీతంగా ప్రజల కోసం పనిచేసిన నాయకులను గౌరవించడం సమాజ బాధ్యత అని ఆయన పేర్కొన్నారు.. కుంజా బొజ్జి ఎలాంటి అవినీతి ఆరోపణలు లేని నిజాయితీ పరుడైన ప్రజానాయకుడిగా ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారని అన్నారు. ఆయనను ఒక రాజకీయ పార్టీ నాయకుడిగా కాకుండా ఆదివాసీ సమాజం నుంచి ఎదిగి భద్రాచలం అభివృద్ధికి కృషి చేసిన మహానాయకుడిగా గుర్తించాలని కోరారు.

భద్రాచలం ఆదివాసీ సంఘాల ఐక్య వేదిక ( జే ఏ సి )చేసిన తీర్మానాన్ని గౌరవిస్తూ, భద్రాచలం గ్రామ పంచాయతీ పరిధిలోని కొత్త మార్కెట్‌కు కీ.శే. కుంజా బొజ్జి పేరును నామకరణం చేయాలనే ప్రతిపాదనను సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు సానుకూలంగా పరిశీలించాలని కుంజా సంతోష్ కోరారు.

# యాప్ వినియోగంపై అవగాహన కల్పించాలి

## షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

### ప్రతి ఊరిలో ఆదర్శ రైతులకు శిక్షణ ఇవ్వాలి




**షాద్ నగర్, అక్షిత ప్రతినిధి:** వ్యవసాయ రంగంలో ఎరువుల పంపిణీ కోసం ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన డీఏపీ యాప్ విధానంతో రైతులు, ఫెర్టిలైజర్ వ్యాపారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, దీనిపై క్షేత్రస్థాయిలో విస్తృత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ వ్యవసాయ శాఖ అధికారులకు సూచించారు. రంగారెడ్డి జిల్లా వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులతో నందిగామ లో జరిగిన సమీక్షా సమావేశంలో ఆయన పాల్గొని రైతుల సమస్యలపై గళమెత్తారు.

సమావేశంలో ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ.. రైతులు పత్తి, వరి, మొక్కజొన్న తదితర పంటలకు ఎంత మోతాదులో ఎరువులు వాడాలో సరైన శాస్త్రీయ అవగాహన లేకుండా వాడుతున్నారని పేర్కొన్నారు. గతంలో యూరియా దొరకదేమోననే వదంతులతో రైతులు భయాందోళనలకు గురై, పది బస్తాలు అవసరమయ్యే చోట ఇరవై బస్తాలు కొనుగోలు చేసి నిల్వ చేసుకునేవారని గుర్తుచేశారు. ఈ క్రమంలో యూరియా పంపిణీకి యాప్ విధానం తీసుకురావడంతో ఆ సమస్య చాలా వరకు పరిష్కారమైందని ఆయన తెలిపారు. యూరియా తరహాలోనే ఇప్పుడు పైలట్ ప్రాజెక్టుగా అమలు చేస్తున్న డీఏపీ యాప్‌లో అనేక సాంకేతిక లోపాలు (టెక్నికల్ ఎర్రర్స్) తలెత్తుతున్నాయని ఎమ్మెల్యే అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. దీనివల్ల డీలర్లు, రైతులు ఎరువులు తీసుకోలేక తీవ్ర అవస్థలు పడుతున్నారని తెలిపారు. రంగారెడ్డి జిల్లా పట్టణ ప్రాంతానికి దగ్గరగా ఉన్నప్పటికీ, సామాన్య రైతులకు స్మార్ట్‌ఫోన్ వినియోగం, యాప్ ద్వారా ఎరువుల వివరాలు నమోదు చేయడంపై ఇంకా పూర్తిస్థాయి అవగాహన రాలేదని స్పష్టం చేశారు. విధానాలు రూపొందించే అధికారుల అంచనాలకు, క్షేత్ర స్థాయిలో సామాన్యులు పడుతున్న ఇబ్బందులకు వ్యత్యాసం ఉందన్నారు.

రాబోయే సీజన్ నాటికి ఈ యాప్ ఇబ్బందులను అధిగమించడానికి వ్యవసాయ అధికారులు దృష్టి సారించాలని ఎమ్మెల్యే శంకర్ సూచించారు. గ్రామ స్థాయిలో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ప్రతి గ్రామం నుంచి ఇద్దరు, ముగ్గురు ఆదర్శ రైతులను ఎంపిక చేసి, వారికి యాప్ వినియోగంపై ముందుగా శిక్షణ ఇస్తే.. వారు ఆయా గ్రామాల్లోని మిగతా రైతులకు ఎరువుల కొనుగోలులో సహాయపడతారని ఆయన అధికారులకు ఓ చక్కటి పరిష్కారాన్ని సూచించారు. ఈ కీలక సమావేశంలో వ్యవసాయ శాఖ అడిషనల్ డైరెక్టర్లు కే. విజయ్ కుమార్, బి. నరసింహారావు, ఏడీఏ లు మాధవి, సత్యంబాబు, ఏడీఎస్ శైలజతో పాటు రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా ఉన్న ఏడీఎస్ అధికారులు పాల్గొన్నారు.

## తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా12వ మహాసభలను జయప్రదం చేయండి

### షాద్ నగర్ డివిజన్ కన్వీనర్ శ్రీను నాయక్



**షాద్ నగర్, అక్షిత ప్రతినిధి:** తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రంగారెడ్డి జిల్లా 12వ మహాసభలు షాద్నగర్ పట్టణంలో జూన్ 14న నిర్వహిస్తున్నట్టు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం షాద్నగర్ డివిజన్ కన్వీనర్ శ్రీను నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల నుంచి వ్యవసాయ కార్మిక సంఘంలో ఆధ్వర్యంలో చేసిన పోరాటాలను విశ్లేషించుకుని భవిష్యత్తు కర్తవ్యాలను మహాసభలో రూపొందించుకుంటామని అదేవిధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై తమ సంఘం ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహిస్తామన్నారు

## యజ్ఞంలా రామప్రభు ఆధ్వర్యంలో ఏడవ శనివారం అన్నదానం..



**మియాపూర్ అక్షిత ప్రతినిధి:** అన్నదానం మహాదానం" అనే స్ఫూర్తితో అట్టేపల్లి లక్ష్మీనారాయణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ అట్టేపల్లి రామప్రభు ఆధ్వర్యంలో ఏడవ శనివారం మియా పూర్ లో అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా వందలాది మంది ప్రజలకు అన్నదానం నిర్వహించి వారి ఆకలిని తీర్చడం ఎంతో ఆనందంగా ఉందని అట్టేపల్లి పురుషోత్తం తెలిపారు. సమాజ సేవే లక్ష్యంగా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఇటువంటి సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీరాములు, అజయ్, వినీత్, కరుణాకర్, శివయ్య, సతీష్, రాంచరణ్, నాగేష్,రామబాణం, వసంత, సౌఖ్య, శోభారాణి, కల్పన, కవిత, జ్యోతి, అరుణ, భావన, అట్టేపల్లి లక్ష్మీనారాయణ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు, ఎ.ఆర్.పీ టీమ్ సభ్యులు , మీడియా మిత్రులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## లింగాల మండలం ఉప సర్పంచ్ల సంఘం ఎన్నిక

### లింగాల మండల కేంద్రంలో ఉపసర్పంచ్‌ల సంఘమ్ అధ్యక్షుడిగా నాయకప్పు వీరస్వామి



**నాగర్ కర్నూలు అక్షిత ప్రతినిధి:** లింగాల ఉప సర్పంచ్ ఎన్నిక ,ఉప సర్పంచ్ ల హక్కుల కొరకై రాష్ట్ర అధ్యక్షుడు పిలుపు మేరకు లింగాల మండల కేంద్రంలో ఉపసర్పంచ్ ల సంఘమ్ అధ్యక్షుడిగా నాయకప్పు వీరస్వామి లింగాల డిప్యూటీ సర్పంచ్ మరియు గౌరవాధ్యక్షుడిగా, కొత్తకుంట పల్లి డిప్యూటీ సర్పంచ్ బాలయ్యను మరియు ప్రధాన కార్యదర్శిగా మాధవనేని శేఖరచారీ కే సి తాండ డిప్యూటీ సర్పంచిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు అయిన వారణాసి శ్రీనివాసులు మరియు అచ్చంపేట తాలూకా తాలూకా అధ్యక్షులు మాదంశెట్టి తిరుపతయ్య సమక్షంలో వీరిని ఎన్నుకోబడింది మరియు ఈ కార్యక్రమంలో లింగాల మండలం చెందిన డిప్యూటీ సర్పంచులందరూ అందరూ పాల్గొనడం జరిగింది

## మన్నెంకొండ దేవస్థాన సూపరింటెండెంట్ నిత్యానంద చారికి ఈవో గ్రేడ్-1గా పదోన్నతి



**మహబూబ్ నగర్,అక్షిత న్యూస్:** మహబూబ్ నగర్ జిల్లాలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మన్నెంకొండ దేవస్థానంలో సూపరింటెండెంట్గా విధులు నిర్వహిస్తున్న నిత్యానంద చారికి ప్రభుత్వం ఈవో (ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్) గ్రేడ్-1 హోదాను ప్రకటించింది. 1993 సంవత్సరంలో జూనియర్ అసిస్టెంట్గా దేవస్థాన సేవలో చేరిన నిత్యానంద చారి, తన కృషి, అంకితభావం, నిబద్ధతతో వివిధ హోదాల్లో సమర్థవంతంగా సేవలందిస్తూ ఈ ఉన్నత స్థాయికి చేరుకున్నారు. కౌకుంట్ల గ్రామానికి చెందిన ఆయన, సహదేవ్ చారి కుమారుడు. ప్రభుత్వం ఈవో గ్రేడ్-1గా పదోన్నతి ప్రకటించడంతో మన్నెంకొండ దేవస్థానం చైర్మన్ మధుసూదన్ కుమార్, ఆలయ కార్యనిర్వహణాధికారి శ్రీనివాస్ తో పాటు ఆలయ సిబ్బంది నిత్యానంద చారిని ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా స్వామివారి ఆశీర్వచనాలు, తీర్థ ప్రసాదాలను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

దాదాపు మూడు దశాబ్దాలుగా దేవస్థాన అభివృద్ధికి, భక్తులకు మెరుగైన సేవలందించడంలో విశేష కృషి చేసిన నిత్యానంద చారి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదోన్నతులు పొంది, దేవాదాయ శాఖలో మరింత ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఆలయ సిబ్బంది, భక్తులు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా స్పందించిన నిత్యానంద చారి, తనకు లభించిన ఈ పదోన్నతి పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ఇన్నేళ్లుగా తనతో కలిసి పనిచేసిన ఆలయ చైర్మన్, కార్యనిర్వహణాధికారి, తోటి ఉద్యోగుల సిబ్బందికి అందరి సహకారంతోనే ఈ స్థాయికి చేరుకోగలిగానని పేర్కొన్నారు. తనను ఘనంగా సత్కరించి అభినందించిన చైర్మన్ మధుసూదన్ కుమార్, ఈవో శ్రీనివాస్, ఆలయ సిబ్బంది మరియు భక్తులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## బావుపేట వద్ద రోడ్డుపై బీజేపీ ధర్నా

### కరీంనగర్ - కామారెడ్డి రహదారిపై స్తంభించిన ట్రాఫిక్

### వారం రోజుల్లో రోడ్డును బాగు చేయకపోతే భారీ ఆందోళన చేపడతాం

### బిజెపి మండల అధ్యక్షులు కుంట తిరుపతి హెచ్చరిక




**కరీంనగర్ అక్షిత బ్యూరో:** కరీంనగర్ – కామారెడ్డి ప్రధాన రహదారిపై బావుపేట స్టేజీ వద్ద రోడ్డు పూర్తిగా అధ్వాన్నంగా తయారై, నిత్యం ప్రమాదాలకు నిలయంగా మారిందని ఆరోపిస్తూ శనివారం రోజున కొత్తపల్లి రూరల్ మండల అధ్యక్షులు కుంట తిరుపతి ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు కరీంనగర్ .. కామారెడ్డి ప్రధాన రోడ్డుపై బైఠాయించి భారీ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు కుంట తిరుపతి మాట్లాడుతూ ముఖ్యమైన కరీంనగర్ కామారెడ్డి ప్రధాన రహదారి మీదుగా సిరిసిల్ల, వేములవాడ తదితర ప్రాంతాలకు వెళ్ళే ప్రజలు , వాహనదారులు బహు పేట రాగానే భయపడాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. రాత్రి వేళల్లో ఈ రోడ్డుపై ప్రయాణించాలంటే నరకం కనిపిస్తోందన్నారు. బావుపేట వద్ద దెబ్బతిన్న రోడ్డుకు తక్షణమే శాశ్వత ప్రాతిపదికన రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలనీ,పనులు పూర్తయ్యే లోపు ప్రమాదకర గుంతల వద్ద వాహనదారుల రక్షణ కోసం హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలనీ, కరీంనగర్ – కామారెడ్డి ప్రధాన రహదారి అభివృద్ధికి ప్రభుత్వం తక్షణమే ప్రత్యేక నిధులు కేటాయించాలనీ ఆయన డిమాండ్ చేశారు. “నిత్యం వందలాది వాహనాలు తిరిగే ఈ ప్రధాన రహదారిని నిర్లక్ష్యం చేయడం వల్లే ఎంతోమంది అమాయకులు ప్రమాదాల బారిన పడుతున్నందున, ప్రభుత్వం. అధికారులు స్పందించి వారం రోజుల్లో రోడ్డు పనులు ప్రారంభించకపోతే, బీజేపీ ఆధ్వర్యంలో భారీ ఆందోళన చేపడతామని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వేముల అనిల్ కుమార్, సోమినేని కర్ణాకర్, నేరెళ్ల గంగారం, సోమినేని అజయ్, సటు నవీన్ తదితరులతో పాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.